అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 08 మే 2026 పేజీలు : 04

# అశ్వవాహనంపై విహరించిన నృసింహస్వామి

**- లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు**



అశ్వవాహనంపై విహరిస్తున్న నారసింహుడు

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళంలో గతనెల 28వ తేది నుండి ప్రారంభమైన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం బహుళ షష్టి గురువారం నృసింహస్వామి అశ్వవాహనంపై విహరించారు. సాయంత్రం మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన నృసింహస్వామి ఉత్సవమూర్తిని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ ఉభయ దాతలు వెంటరాగా కొండ క్రిందకు తీసుకువచ్చి శోభాయమానంగా తీర్చిదిద్దిన అశ్వవాహనంలో కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ప్రదీక్షిణల ద్వారా ఉత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఉదయం సుప్రభాత సేవ మొదలు మహాభిషేకం, అలంకరణ, బలిహారణ, మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి ఉత్సవ ఉభయ దాతలు ఉరవకొండకు చెందిన అంగదాల నారాయణస్వామి, అంగదాల ఆంజినేయులు, అంగదాల అభినయ్, గాజుల నాగరాజు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.













**లేపాక్షి శిల్పకళా వైభవం అద్భుతం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న సాయం ఎప్పటికీ మరువలేరు**

4 >>

## జూన్ నెలాఖరి లోపు మరమ్మత్తులు పూర్తి చేయండి

**- 10 కోట్లతో శాశ్వత మరమ్మత్తు పనులు : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**కనేకల్లు మే 07 ప్రభాతవార్త**

తుంగభద్ర ఎగువకాలువ పరిధిలో ఈ ఏడాది సుమారు రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన శాశ్వత, తాత్కాలిక మరమ్మతు పనులను జూన్ నెలాఖరు చేయించాలని అధికారులకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. కణేకల్లు సమీపంలోని చెరువు వద్ద కనేకల్లు గంగలాపురం వంతెన ఔట్ ఫాల్ రెగ్యూలేటరీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడుతూ కాలువ ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నారా

మిగతా 2లో...

## కూటమి ప్రభుత్వంలో ఆస్తి పటిష్టతకు పకడ్బందీ చర్యలు

**- మారనున్న పుట్టపర్తి రూపురేఖలు**
**- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**



నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ప్రదర్శిస్తున్న రైతులతో ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

**ఓబుళదేవరచెరువు, మే, ప్రభాతవార్త**

తాతలు నాటి ఆస్తి అన్యాక్రాంతం కాకుండా కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని యం కొత్తపల్లి రెవెన్యూ గ్రామపరిధిని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొని రాజముద్రతో ముద్రించిన పట్టాదారు

మిగతా 2లో...

## అమరావతి అభివృద్ధి పేరుతో ప్రజాధనం దోపిడి

**- ధరల స్థిరీకరణ నిధులు వెంటనే కేటాయించాలి**
**- ఈ నెల 11న రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి**
**- మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్**



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

**శింగనమల, మే 7 ప్రభాతవార్త**

అమరావతి అభివృద్ధిపేరుతో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వేలకోట్ల రూపాయ లు ఖర్చు చేయడమే కాకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ధరలస్థిరీకరణ కింద డబ్బులు విడుదల చేయాలని మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

మిగతా 2లో...

## హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సీ బిల్లులు చెల్లింపులో 8 శాతం కమీషన్..?

- ❖ కోట్లాది రూపాయలు కమీషన్‌లకే...?
- ❖ ఏ.పి.ప్రభుత్వమే 250 కోట్లు టిబి డ్యాంకు కేటాయింపు.
- ❖ ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు 58 శాతం వరకు నిధులు విడుదల..?
- ❖ ఏప్రిల్, మే నెలల్లో బిల్లులు చెల్లింపులు..
- ❖ ఎక్కువ పర్సెంటేజీలు ఇచ్చిన వారికి ఎక్కువ నిధులు..
- ❖ రింగ్‌మాస్టర్‌గా మారిన ఓ సీమ ఎమ్మెల్యే



**అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో**

తుంగభద్ర డ్యాం పరిధిలో కర్ణాటకలో చేసిన కోట్లాది రూపాయల హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ పనులకు సంబంధించి గత ఏప్రిల్,మే నెలల్లో కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న బిల్లుల్లో భారీగా అవినీతి చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు మాత్రమే దాదాపు 8 శాతం కమీషన్‌ను తుంగభద్ర బోర్డు అధికారులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున తుంగభద్ర బోర్డులో ఉన్న కొందరు కీలక అధికారులు బిల్లుల చెల్లింపులో అడ్డదిడ్డంగా వ్యవహరించి నట్లు ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు చేసిన పనులకు సంబంధించి దాదాపు 58 శాతం మొత్తాన్ని విడుదల చేసినట్లు సమాచారం. కమీషన్లు సరిగా ఇవ్వని వారికి తక్కువ శాతం నిధులు కూడా విడుదల చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023లో టిబి డ్యాం పరిధిలో ఆంధ్రా సరిహద్దుల వరకు ఇటు అనంతపురము అటు కర్నూలు వరకు ఉన్న హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ పనులకు టెండర్లు పిలిచారు. ఆ పనులు కూటమి ప్రభుత్వం హయాంలో పూర్తి అయ్యాయి. చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇచ్చేందుకు, ఇతర పనుల కోసం ఇటీవల ఏపీ ప్రభుత్వ బడ్జెట్‌లో దాదాపు 250 కోట్ల రూపాయలను కేటాయించి, ఏపీ ప్రభుత్వ వాటా క్రింది తుంగభద్ర బోర్డుకు ఇచ్చారు. ఈ 250 కోట్లకు అదనంగా కర్ణాటక వాటా క్రింద కూడా నిధులు విడుదల చేయడంతో ఎల్‌ఓసీల మేరకు తుంగభద్ర బోర్డు ఏప్రిల్, మే నెలల్లో కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు కాంట్రాక్టర్లకు, అటు తుంగభద్ర బోర్డులోని అధికారులతో మధ్యవర్తిగా మాట్లాడేందుకు రాయలసీయ జిల్లాలకు చెందిన ఓ కీలక ఎమ్మెల్యే చక్రం తిప్పినట్లు తెలియవచ్చింది. ఈ కీలక ఎమ్మెల్యే ఎవరన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిబి డ్యాం క్రింద చేసిన పనులకు బిల్లులు చెల్లింపులలో జరిగిన అక్రమాలపై ఉన్నతస్థాయి అధికారులకు, ఏపీ ప్రభుత్వ పెద్దలకు కొందరు కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, తుంగభద్ర బోర్డు ఏ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.





















02ATP27_02ATP27.qxd 07-05-2026 PM 10:54 Page 1



## ఒక నెల ఒక గ్రామం అధికారుల వరుస సందర్శనలు

### గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఈశ్వరమ్మ

శెట్టూరు, మే 07 ప్రభాతవార్త

మండలకేంద్రంలో నిర్వహిస్తున్న ఒకనెల ఒకగ్రామం నాలుగు సందర్శన లు కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో సరిత, ఆర్ఐ గౌతమ్, వీఆర్వోలు మరియు ఇతర శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో భూమి సంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్, తాగునీరు, పారిశుద్ధం, రహదారులు తదితర ప్రజా సమస్యలను పరిశీలించారు. గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల సమిష్టి పర్యటనతో గ్రామ ప్రజల్లో ఆశలు చిగురించాయి. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రజాసదస్సు



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్

బ్రహ్మసముద్రం మే 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏరడికేర గ్రామ ము నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలోప్రతినెల ఒక గ్రామం అనుకార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తు మీ గ్రామము నందలి సమస్యలు మాదృష్టికి తెచ్చినచో సాధ్యమ్మైనత వరకు పరిష్కరించెద మని తెలియ చేసారు. గ్రామస్తులు వారికి త మయొక్క సమస్య లు తహసీల్దార్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో తహసీల్ దార్ సుమతి. ఆర్ ఐ నాగిరెడ్డి.డి ప్యూటీ ఎంపి డివో.శమీర్ ఖాన్. సచివాల యం స్నిబది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా మహిళ మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు

### అతివేగమేమహిళ ప్రాణం తీసింది

బెలుగుప్ప, మే 7 ప్రభాతవార్త



మృతిచెందిన హరిజన గంగమ్మ

ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్ల అతివేగంతో వెళ తుండగా ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో హరిజన గంగమ్మ 67 సంవత్సరాలు మృతి చెందిన సంఘటన ఎర్రగుడి గ్రామసమీపాన గురువారంఉదయం చోటుచేసు కుంది పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు ఎర్రగుడి గ్రామానికి చెందిన కొంతమంది కూలీలు ఉదయం ఆటోలో వెంకటాద్రి పల్లికి చెందిన రైతుకు టమోటా నాట్లు వేయడానికి బయలుదేరగా ఆటో అతివేగంతో అజాగ్రత్తల వల్ల నడపడంతో ఎర్రగుడి గ్రామ సమీపాన బోల్తా పడటంతో హరిజన గంగమ్మ అక్కడక్కడ మృతిచెందింది మరో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో హుటాహుటిన కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆటో డ్రైవర్ తలారి పాత అన్నకు చెందిన ఆటో ఏపీ 02.గిది.9364. అదుపులోకి తీసుకున్నారు మృతి చెందిన గంగమ్మను పోస్టుమాస్టర్ నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ తరలించారు మృతుడు కుమారుడు హరిజన లక్ష్మన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## ఏపీ మోడల్ టెన్త్ టాపర్లకు ఘన సన్మానం



సూపర్ విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈఓ

కణేకల్ మే 07 ప్రభాతవార్త

కణేకల్ ఏపీ మోడల్ స్కూల్లో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థులకు మండల విద్యాధికారి చేతుల మీదుగా గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ1 లక్ష్మణ్, ఎంఈఓ2 భవాని శంకర్ హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రెహానా బేగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో కె. అమృత వర్షిణి 570 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, బి. నవ్యనాథ్ రెడ్డి మరియు చంద్రశేఖర్ 563 మార్కులతో ద్వితీయ స్థానం పొందారు. డి. అఖిల 559 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రైవేటు స్కూల్స్ లో ఉచిత విద్య కోసం 233 మంది విద్యార్థులు ఎంపిక..

### మే 16 లోపు సంబంధిత ధ్రువ పత్రాలతో అడ్మిషన్ పొందాలి

కొత్తచెరువు మే 7 ప్రభాతవార్త

ఆర్టీఈ 12(1) ప్రకారం 2026 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేట్ పాఠశాలలలో ఉచిత విద్య కోసం రెండవ విడత లాటరీ ఫలితాలు విడుదల చేయడం జరిగిందని డీఈవో జీ కృష్ణప్ప ఒ ప్రకటనలో తెలిపారు ఇందులో సత్యసాయి జిల్లా నుంచి 233 మంది విద్యార్థులు లాటరీ ద్వారా ఎంపిక కావడం జరిగిందన్నారు లాటరీ ద్వారా ఎంపికైన విద్యార్థిని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా ఇప్పటికే సమాచారం తెలియజేయడం జరిగింది లాటరీ ద్వారా ఎంపికైన విద్యార్థులు ఆయా ప్రవేట్ పాఠశాలల్లో ఈనెల 16వ తేదీ లోపు అవసరమైన ధ్రువ పత్రాలతో పాఠశాలకువెళ్లి అడ్మిషన్ పొందాలని తెలిపారు సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేసవి సెలవులు అయినప్పటికీ విద్యార్థులు అడ్మిషన్ చేసుకోవాల్సిందిగా వారికి సూచించారు.

## బాధితురాలుకి సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

డి.హిరెహాళ్ మే 7 ప్రభాతవార్త



బాధితులకు చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి లో వైద్యం చేయించు కున్న బాధితురాలు కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ ఎంపీపీ ఎన్ పుష్పావతి, తెదేపా నాయకులు పంపిణీ చేశారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ నివాసంలో తెదేపా నాయకులు బీరగొండ తిప్పేస్వామి తదితరులతో కలిసి ఆమె సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలు హరిజన ఉల్లిగమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డనగౌడ, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

## ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మతేజ



ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత దేవినేని ధర్మతేజ

కళ్యాణదుర్గం మే 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామానికి చెందిన అన్నలాముని విజయ శ్రీనివాసా ఆచార్యుల కుమారుడు అన్నలాముని అచ్చుత ఉపనయన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు టిడిపి యువ నేత దేవినేని ధర్మతేజ పాల్గొని ఉపనయన చిన్నారిని ఆశీర్వదించిం చారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ధర్మతేజను ఆశీర్వదించి శాలువతో సన్మానించారు.

## అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు



అర్జీలు అందజేస్తున్న లబ్దిదారులు

డి.హిరెహాళ్ మే 7 ప్రభాతవార్త

ఒక నెల ఒక గ్రామం నాలుగు సార్లు సందర్శన కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాస్ నాయక్ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెదేపా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, గ్రామ పెద్దలు, ప్రజలతో కలిసి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో వీఆర్ఓ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు 18 అర్జీలు రాగా 8 అర్జీలు అక్కడికక్కడే పరిష్కరించి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తాసిల్దార్ చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలో ఆస్తి పటిష్టతకు పకడ్బందీ చర్యలు



పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి... పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ.... రైతుల భూ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పూర్వీకుల ద్వారా సంక్రమించిన, కష్టపడి కొనుగోలు చేసిన భూములను మరింత పటిష్టపరిచేలా ప్రభుత్వం రీసర్వే చేయించి ఆస్తులను కాపాడుతోందన్నారు. రైతుల భూ సమస్యలను రెవెన్యూ యంత్రాంగం ద్వారా ఎక్కడికక్కడే పరిష్కరించి, రికార్డులను నవీకరించి కొత్త పాసుపుస్తకాలను అందిస్తోందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం రీ సర్వే చేయించి కొత్త పాసుపుస్తకాలను అందిస్తోందన్నారు. కొత్త పాసుపుస కాల ద్వారా పంట రుణాలు, ఇతరత్రా ప్రభుత్వం సంక్షేమం పథకాలు పొందేందుకు సమస్యలుఉండవన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ సర్వతాము ఖోభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15నముఖ్యమంత్రి చంద్రబాబునాయుడురూ 1,51,700 కోట్లతో నిర్మించబోతున్న ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీకి శంకుస్థాపనకు వస్తున్నార న్నారు. అంతే కాకుండా రిలయన్స్ సోలార్ భారీ విద్యుత్ ప్రాజెక్టులు నియోజకవర్గంలో ఏర్పాటు కోబుతున్నాయన్నారు. ఈ పరిశ్రమల ద్వారా వేలామందికి ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. దీంతో పుట్టపర్తి నియోజకవర్గ దిశ దశ మారి అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయం అన్నారు. ఈ కార ్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, సిగింల్ విండో అధ్యక్షులు మహబూబ్ బాష, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్, టిడిపి నాయకులు వెంకటరంగారెడ్డి, రామానాయుడు, జీవి ఆదినారాయణ, ఇడగుట్ట ఆంజనేయులు, చన్నకేశవులు, వెంకటనారాయణ, డీలర్ గంగులప్ప, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, వీఆర్ఓ రమణ పాల్గొన్నారు.

## కొండూరులో చేపల చెరువు వేలం

### -రూ.1.50 లక్షలకు కైవశం

లేపాక్షి, మే 7 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

కొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని చేపల చెరువు వేలంపాట గురువారం పంచాయితీ కార్యదర్శి రమేష్‌బాబు పర్య వేక్షణలో నిర్వహిం చారు. పలువురు పోటీదారులు వేలం లో పాల్గొనగా 1.50 లక్షలకు నాగప్ప అనే కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా స్థానిక ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ నరసింహమూర్తి, పంచాయతీ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు కార్యదర్శి తెలిపారు.

## రైతుల భూ సమస్యలు పరిష్కరించడమే మా లక్ష్యం

### తాసిల్దార్ బి అనిల్ కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్

బెలుగుప్ప, మే 7 ప్రభాతవార్త

వివిధ భూమి సమస్యలపై రైతుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తాసిల్దార్ బి అనిల్ కుమార్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని తగుపర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఒక గ్రామము అనే కార్యక్రమం లో భాగంగా గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సభ యందు ప్రజలకు రైతులకు వివిధ భూ సమస్యలపై మరియు ఇతర సమస్యలపై మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఇందులో భాగంగా రైతుల పొలాలు రీ సర్వే పూర్తి అయినందువలన ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదార పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ గురు బ్రహ్మ సర్వేయర్ వీఆర్వోలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధి పేరుతో ప్రజాధనం దోపిడి



కల్లంలో నిలిచిపోయిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న సాకే శైలజానాథ్

**మొదటిపేజీ తరువాయి...** డిమాండ్‌చేశారు. గురువారం మండల పరిధి లోని కల్లుమడి గ్రామంలో వరి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లా డుతూ.. అమరావతి అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల్లో ఎండగడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌సిపి ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. వరి, మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన అన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి పంటలు సాగు చేసినప్పటికీ దిగుబడి చేతికి వచ్చిన తర్వాత సరైన కొనుగోలు వ్యవస్థ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆర్థికంగా నష్టపోతుంటే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుల సమస్యలపై ఈ నెల 11వ తేదీన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆలమూరు పరంధామరెడ్డి, దుద్దుగుంట భాస్కర్‌రెడ్డి, నాగలగుడ్డం సోషల్ వింగ్ నాయకుడు దాసరి వెంకటరమణ, కల్లుమడి కొండయ్య, నిదనవాడ శ్రీకాంత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## జూన్ నెలాఖరి లోపు మరమ్మత్తులు పూర్తి చేయండి



**మొదటిపేజీ తరువాయి...**చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అనంతపురం జిల్లాకు జీవనాడిగా పిలవబడుతున్న తుంగభద్ర ఎగువకాలువ ఆధునీకరణ పనులకు గత ఏడాది ప్రభుత్వం రూ.33కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి, వాటిలో చాలావరకు గతఏడాదేపూర్తి చేయగలిగామని వెల్లడించారు. గత ఏడాది మిగిలిన రూ.7.50కోట్ల పనులతోపాటు, ప్రస్తుత ఏడాది కొత్తగా మరో రూ.2.40కోట్ల పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసిందన్నారు. కాలువ145వ కిలోమీటర్ వద్ద చేపట్టిన అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ నిర్మాణంతో పాటు మిగిలిన మరమ్మతు పనులన్నింటినీ జూన్‌నెలాఖరులోపు పూర్తిచేసేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనులునిర్వహిస్తున్నారని తెలిపారు. ఈపనులు పూర్తయితే పంట పొలాలకు సకాలంలో సాగునీరు అందించడంతో పాటు, కాలువ ద్వారా అధిక పరిమాణంలో నీటిని తరలించే అవకాశం కలుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులనుపర్యవేక్షిస్తూ నిర్దేశించినగడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సకాలంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, సహకరించిన మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ లకు ప్రజల తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్న రెడ్డి మాజీ కన్వీనర్ లాలెప్ప సుదర్శన్ ఆది చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ రూరల్ బ్యాంకు అధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**వైసిపి నాయకుడు, యాడికి మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి కుమారుడు ధనంజయ రెడ్డి , శిక్ష రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం రాత్రి ఘనంగా జరిగింది. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీమంత్రి డాక్టర్ శైలజనాథ్, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, అనంతపురం మాజీ మేయర్ వసీం, శివారెడ్డి,,వైసిపి నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి పుల్లారెడ్డి, రాయల్ చెరువు రమణారెడ్డి, ఫయాజ్, రమేష్ రెడ్డి, మురళీధర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులు ఆశీర్వదించారు.**





## ఈదరు గాలుల అకాల వర్షానికి రైతులకు అపార నష్టం..!

**-పెద్ద కౌకుంట్లలో దాదాపు ll ఎకరాల్లో నేలవాలిన అరటి పంట**

**-2 ఎకరాల్లో మామిడి చెట్ల నుండి నేలరాలిన మామిడి కాయలు**

ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త



పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఈదురు గాలులతో నేలవాలిన అరటి పంట





పంట నష్టాన్ని చూపుతున్న బాధిత రైతు , చెట్ల నుంచి రాలిపోయిన మామిడి కాయలు

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడి కురిసిన ఒక మోస్తారు వర్షానికి అరటి, మామిడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతులు ధనుంజయకు చెందిన 5 ఎకరాలు, సుబ్బరాయుడుకు చెందిన 2.5 ఎకరాలు, భీమలింగకు చెందిన 3 ఎకరాల గెలలపైగల అరటి పంట నేలవాలిపోగా 39 లక్షల రూపాయలు మేర ఆస్తినష్టం సంభవించింది. అదే గ్రామానికి చెందిన మహిళా రైతు సుంకమ్మకు చెందిన 2 ఎకరాల మామిడి తోటలోని కోత దశలో ఉన్న కాయలన్నీ నేలరాలిపోగా 50వేల రూపాయలపైగా నష్టం జరిగింది. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ అకాల వర్షం చేతికందిన పంట నోటికందకుండా చేసి తమను కోలుకోలేని దెబ్బ తీసిందని ప్రభుత్వం వెంటనే స్పందించి పంటనష్టం అంచనా వేయించి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## గిరిజన గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

గుత్తి, మే 7 ప్రభాతవార్త

మండలంలోని సేవాఘడ్‌లో ఉన్న గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో మరియు కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో ఆంగ్ల మాధ్యమంలో బ్యాక్‌లాగ్ ఖాళీలు భర్తీ కై కేవలం ఎస్‌టి విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. 6వ తరగతిలో 62, 7వ తరగతిలో 35, 8వ తరగతిలో 28, 9వ తరగతిలో 22 సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆయన వివరించారు. అదేవిధంగా కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపులలో 40 సీట్లు చొప్పున భర్తీ చేస్తామన్నారు. రిజర్వేషన్ల ప్రకారం ఎస్‌టిలకు 36, ఎస్‌సి, బిసి, ఓసి, ఆర్మీ ఎంప్లాయిస్ కోటా విభాగాల వారికి ఒక్కో సీటు చొప్పున భర్తీ చేస్తామన్నారు. వివరాలకు 9000481733,8978239363కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## జల్సా చేద్దామనుకున్నారు...జైలుకెళ్లారు

**- వాసవి గుడి ముందు కారులోని రూ.7 లక్షలు, చైతన్య స్కూల్ వద్ద స్కూటీలోని రూ.5.90 లక్షలు చోరీ - విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన నలుగురు అరెస్ట్, రూ.10 లక్షలు స్వాధీనం - గోరంట్ల పోలీసుల వలలో క్యాష్ కేటుగాళ్లు...కోర్టుకు తరలింపు - వివరాలు వెల్లడించిన గోరంట్ల సిఐ బోయ శేఖర్ - గోరంట్ల సిఐ బోయ శేఖర్, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి**



నిందితులను చూపుతున్న పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సిఐ శేఖర్

గోరంట్ల, మే 7 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలో రెండు చోట్ల జరిగిన నగదు చోరీ కేసుల్లో గోరంట్ల పోలీసులు 10 లక్షల నగదుతో పాటు నలుగురు నిందితులను అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. గోరంట్ల సిఐ బోయ శేఖర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం వివరాలు వెల్లడిస్తూ 2024 ఏప్రిల్ 2వ తేదీన పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ సమీపంలో పార్కింగ్ చేసిన స్కూటీ డిక్కీలోని 5.90 లక్షలు అలాగే 2025 జూలై 14వ తేదీన పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం ముందు పార్కింగ్ చేసిన కారులోని 7 లక్షలు నగదు చోరీ జరిగిన సంఘటనపై కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఈ సంఘటనపై నిందితులకై గాలిస్తున్న నేపథ్యంలో గురువారం ఉదయం గుమ్మయగారిపల్లి నాలుగు రోడ్ల కూడలిలో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అందులో కారులో చోరీకి గురైన 7 లక్షల్లో 6 లక్షలు, స్కూటీలో చోరీకి గురైన 5.90 లక్షల్లో 4 లక్షలు రికవరీ చేసినట్లు సిఐ శేఖర్ తెలిపారు. పట్టుబడిన వారిలో రాష్ట్రంలోని విజయనగరం జిల్లాకు చెందిన గుమ్మడి సురేష్, సుధీర్, అలాగే అనకాపల్లి జిల్లాకు చెందిన రావుల ఆనంద్, త్రిమూర్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ ఆదేశాలతో పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప పర్యవేక్షణలో దొంగలను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న నగదుతో పాటు నిందితులను పోలీసులు పాత్రికేయుల ముందు హాజరు పరిచారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన గోరంట్ల సిఐ బోయ శేఖర్, ఎస్ఐ రామచంద్ర, నిర్మల, సిబ్బందిని జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ అభినందించారు.

## రాంపురం గ్రామ సభలో అర్జీల స్వీకరణ

కంబదూరు, మే 7, ప్రభాతవార్త



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండలం రాంపురం గ్రామంలో గురువారం ఆర్డీవో వసంత బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల వద్ద నుంచి 15 అర్జీలను స్వీకరించారు. పూర్తిస్థాయిలో అర్జీలను పరిశీలించి న్యాయ చేస్తామని రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, రెవెన్యూ సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

03ATP07_03ATP07.qxd 07-05-2026 PM 10:55 Page 1



# వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌కు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త




మాట్లాడుతున్న మైనార్టీ నేతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పేద ముస్లిం విద్యార్థిని /విద్యార్థులకు లీం-ఏ-హునర్ టాలెంట్ టెస్ట్ ద్వారా అధికారిక ప్రకటన వెలువడినట్లు మైనార్టీ సంక్షేమ అధికారి తెలియజేశారు. 2025-26కు సంబంధించి 10వ తరగతిలో 450పైగా మార్కులు సాదించిన పేద ముస్లిం విద్యార్థిని /విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌కు అర్హులు అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో నివాసం కలిగి ఉండాలి, తెల్ల రేషన్ కార్డు దారులు, లో ఇన్కమ్ దృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. ఈ వెబ్సైట్ లింక్‌లో దరఖాస్తు చేసుకొని అప్లికేషన్‌లో అడిగిన సమాచారం ప్రకారం పూర్తి వివరాలు ఫిల్ చేసిన తరువాత అప్లికేషన డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. మ్యాథ్స్, ఫిజికల్ సైన్సు, నాచురల్ సైన్సులు సబ్జెక్టులు తెలియజేశారు. అప్లికేషన్‌ను 06న ప్రారంభమై 12లోపు పంపాలని తెలిపారు. పరీక్ష 17 (ఆదివారం) సమయం మ.2:00 నుండి సా.5:00 వరకు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

### ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్లేస్మెంట్ డ్రైవ్లో

# 83 మంది విద్యార్థులకు ఉద్యోగాలు




ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన అభ్యర్థులు

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త

అనంతపురంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ విశేష స్పందన లభించింది. కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిట్ ఫౌండేషన్, ఇన్ఫోసిస్ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్లో మొత్తం 83 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. మొత్తం 6 ప్రముఖ సంస్థలు ఈ ప్లేస్మెంట్ డ్రైవ్లో పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సరిత మాట్లాడుతూ.. విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంస్థ ప్రతినిధులు, నిట్ ఫౌండేషన్ ఫౌండేషన్ మరియు ఇన్ఫోసిస్ ప్రతినిధులు, అలాగే కళాశాల కెరీర్ డెవలప్మెంట్ ఎల్ సభ్యులను అభినందించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపాది అవకాశాలు లభించడం ఆనందదాయకమని కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డా.కె.పి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ పి.వి.రమణారెడ్డి, సెక్రటరీ కె. నిర్మలమ్మ, కరెస్పాండెంట్ పి.ఎల్.ఎన్. రెడ్డి అభినందించారు.

# గార్లదిన్నెలో పేకాట గుట్టురట్టు..

### 14 మంది అరెస్ట్.. రూ.3.85 లక్షలు స్వాధీనం..

గార్లదిన్నె,మే 07,ప్రభాత వార్త




పేకాలరాయుళ్లని చూపుతున్న పోలీసుల

గార్లదిన్నెని కెనరా బ్యాంకు సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు బుధవారం దాడి నిర్వహించారు. ఈ ఘటనలో 14 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,85,200 నగదు, 14 సెల్‌ఫోన్లు, ఒక ఇన్నోవా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు గార్లదిన్నె ఎస్ఐ ఎస్.గౌస్ ఎండీ బాషా ఆధ్వర్యంలో ఈ దాడి చేపట్టారు. ధర్మవరం పట్టణానికి చెందిన కోటి బళ్ళారి వెంకటేష్ పేకాట నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఫోన్ ద్వారా వివిధ ప్రాంతాల వారికి సమాచారం ఇచ్చి ఆట నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.వెంకటేష్‌పై ఇప్పటికే ముదిగుబ్బ, బత్తలపల్లి, అనంతపురం 3వ పట్టణం, 4వ పట్టణ పోలీస్ స్టేషన్లలో పేకాట కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

### - ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కటిక జయరాం

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త



కటిక జయరాం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు ఇచ్చే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం ఒక ప్రకటనలో కోరారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులు అని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే నెల 20 వరకు ఉందని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 9440605483, 9052800674 నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

### ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల

# రెండో విడత లాటరీ ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త

సమగ్రశిక్ష రాష్ట్ర అధికారులు తీసిన రెండో విడత లాటరీలో అనంతపురం జిల్లాలో 377 మంది విద్యార్థులకు సీట్లు కేటాయింపు బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు (ఆర్టీఈ) చట్టం 12(1) సి ప్రకారం 202627 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు సంబంధించి రెండో విడత లాటరీ ఫలితాల తుది జాబితా విడుదల చేసినారు. రెండో విడత లాటరీలో 5 కిలోమీటర్ పరిధిలో ఉన్న 377 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థుల సమాచారం తల్లిదండ్రుల మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడంతో పాటు, సంబంధిత వెబ్సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. పాఠశాలలకు కేటాయించిన విద్యార్థులు విద్యార్థి తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డ్, ఆదాయ, కుల, విద్యార్థి పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో 16.05.2026వ తేదీ లోపు సంబంధిత పాఠశాలలకు వెళ్లి తమ పిల్లలకు తల్లిదండ్రులు అడ్మిషన్ ఇప్పించవలెను. పూర్తి వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 18004258599 సంప్రదించవచ్చు. సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి అడ్మిషన్లు ఇవ్వాలని తెలిపారు. సరైన కారణం లేకుండా పాఠశాల యాజమాన్యాలు అడ్మిషన్లు నిరాకరిస్తే, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల యాజమాన్యాలకు సందేహాలు ఉంటే సంబంధిత ఎంఈవోలను సంప్రదించాలన్నారు.

### 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు

# ఉత్తమ ప్రతిభా పురస్కారాలు ప్రధానం

### - కుల, మతాలకు అతీతంగా ఉత్తమ విద్యార్థి ప్రతిభా పురస్కారాలు
### - ఎపిఎస్ఎఫ్, ఇన్‌స్పైర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర




మాట్లాడుతున్న ఎపిఎస్ఎఫ్, ఇన్‌స్పైర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 550కిపైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఎపిఎస్ఎఫ్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర పేర్కొన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలు అవార్డులు ప్రధానము కులాల మతానికి అతీతంగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు మార్కుల జాబితా, ఆధార్ కార్డు, లేక స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జిరాక్స్ కాపీలు పంపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పైర్ కన్వీనర్ జిలాన్ బాషా, కెఎటిడబ్ల్యూఏ టీచర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేష్, ఇన్‌స్పైర్ కో కన్వీనర్ రాము, లెక్చరర్ చంద్ర శేఖర్, ఎపివైఎఫ్ గోపాల్ రెడ్డి, ఎపిఎస్ఎఫ్ జిల్లా నాయకులు గురు సాయి, శివ, నదీమ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తు చేసు కునే విద్యార్థులు ఈ నెల 13లోపు ఎపిఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం, లివిస్ షో రూమ్ పైన, 3వ ఫ్లోర్, కోర్టు రోడ్, అనంతపురంకు పోస్టు ద్వారా గాని, నేరుగా గాని పంపాలని కోరారు. ఇతర వివరాలకు ఆకుల రాఘవేంద్ర 8885012181, 9985012181, 7730814646లలో సంప్రదించాలని కోరారు.

# వేసవి సెలవులో పదవ తరగతి రెమిడియల్ తరగతులు నిర్వహించ రాదు: ఎస్‌టియు



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 7 ప్రభాతవార్త

వేసవి సెలవులో పదవ తరగతి రెమిడియల్ తరగతులు నిర్వహించ రాదని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి ఫణి భూషణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మురళీ కృష్ణ, జిల్లా కార్యదర్శి గండికోట నారాయణ స్వామిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు డిఇఒ ఎం.ప్రసాద్ బాబుని ఎ కలిసి వినతి పత్రం అందించారు. విద్యాశాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వెకేషన్ శెలవులు ఉపయోగించుకొనే పద్ధతి ఉన్నందున వారిని శెలవులలో మరీ విద్యార్థులకు బోధన చేయాలని చెప్పడం అన్యమని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలి గాని ఉన్న సెలవులలో మరీ పాఠశాలకు వెళ్లాలని చెప్పడం అర్థం లేదని పేర్కొన్నారు. తప్పని సరిగా రెమిడియల్ తరగతులకు ఉపాధ్యాయులను తప్పించాలని జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి డిఇఒ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవి, నగర నాయకుడు మల్లి కార్జున, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ గ్లోబల్ స్కూలుకు అనుమతులు లేవు: ఎంఈవో

ముదిగుబ్బ మే 7 ప్రభాతవార్త

ముదిగుబ్బ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబడుతున్న ఆక్స్ఫర్డ్ గ్లోబల్ స్కూలుకు ఎలాంటి అధికారిక అనుమతులు లేవని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) స్పష్టం చేశారు. అవసరమైన ప్రభుత్వ అనుమతులు పొందకుండానే స్కూలు ప్రారంభానికి సంబంధించి ప్రచారం నిర్వహించడం. పాంప్లెట్లు పంపిణీ చేయడం వంటి చర్యలు చేరాదని ఆయన హెచ్చరించారు. స్థానిక ఝ్సు కాలేజీ భవనాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ పాఠశాల యాజమాన్యం ముందస్తు అనుమతులు తీసుకోకుండా విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రచారం చేస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల స్థాపనకు భవనం. భద్రత. ప్రమాణాలు. సిబ్బంది అర్హతలు మోలిక వసతులు తదితర అంశాలపై సంబంధిత శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ అంశంపై కోర్టును ఆశ్రయించగా కోర్టు తాత్కాలికంగా స్కూల్ కార్యకలాపాలను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి తగిన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అనుమతులు లేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని విద్యాశాఖ సూచించింది. ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా పాటించిన విద్యాసంస్థలకే తమ పిల్లలను చేర్పించాలని అధికారులు కోరారు. ఇటీవల కాలంలో అనుమతులు లేకుండానే విద్యాసంస్థలు ప్రారంభించే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పర్యవేక్షణను కఠిన తరం చేసింది. అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహించడం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల తర్వాత నే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేని పాఠశాలలపై అధికార యంత్రాంగం విద్యార్థుల భద్రత విద్యా ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని మరింత కట్టుదిట్టమైన చర్యలు విద్యాశాఖ తీసుకుంటుందన్నారు.

# రైతుల భూసమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ క్రాంతికుమార్

తనకల్లు, మే 7 ప్రభాతవార్త

రైతుల భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని మండ్లిపల్లి, ఉస్తినిపల్లిలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ క్రాంతికుమార్ మాట్లాడుతూ గ్రామసభలో ప్రజలు, రైతులు వివిధ భూ సమస్యలు, ఇతర సమస్యలపై తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా రైతుల పొలాలు రీ సర్వే పూర్తి అయినందువలన ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారుపాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున, సర్వేయర్, విఆర్ఓలు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 25, 26లలో డిమాండ్ల సాధనకై దేశ వ్యాప్త సమ్మె

అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 25, 26వ తేదీలలో దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.చంద్రశేఖర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందుకు సంబంధించి రెండు రోజుల సమ్మెకు పిలుపునిచ్చినట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. బ్యాంకు యాజమాన్యానికి అధికారిక సమ్మె నోటీసును అందజేసినట్లు తెలిపారు. ఈ సమ్మె నిర్ణయం ఉద్యోగుల సమస్యల పట్ల యాజమాన్యం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా తీసుకున్న అత్యవసర చర్య అని కర్నూలు మాడ్యూల్ డీజీఎస్ పి.విద్యాసాగర్ తెలిపారు. పి.విద్యాసాగర్ మాట్లాడుతూ.. బ్యాంకులో గత 29 సంవత్సరాలుగా మెసెంజర్ ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. పదవీ విరమణలతో సబార్డినేట్ కేడర్ దాదాపు ఖాళీ అయిపోయిందని, మిగిలిన కొద్ది మంది ఉద్యోగులపై తీవ్ర పనిభారం పడుతోందని తెలిపారు. ప్రస్తుతం క్లరికల్ ఉద్యోగులు తమ సాధారణ విధులతో పాటు మెసెంజర్ విధులు కూడా నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది ఉద్యోగ వ్యవస్థలో తీవ్రమైన అసమతౌల్యానికి దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే బ్యాత్ ధరించడం, మధ్యాహ్న నిరసనలు, మోన దీక్షలు, ధరణాలు, సోషల్ మీడియా ప్రచారాలు, క్యాండిల్ మార్చు వంటి ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. చివరి దశగా మే 25 మరియు 26 తేదీలలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని అన్ని విభాగాల ఉద్యోగులను, కార్మికులను, ప్రజారంగ బ్యాంకింగ్ పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రజలను పి.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమస్యలు, సమ్మె అవసరంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యోగుల ఐక్యతతోనే న్యాయమైన డిమాండ్లు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. ఈ సమ్మె కేవలం ఉద్యోగుల ప్రయోజనాల కోసమే కాకుండా ప్రజా రంగ బ్యాంకుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, మెరుగైన సేవలు మరియు ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు జరుగుతున్న పోరాటమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగుల ఐక్యతతో ఈ పోరాటాన్ని విజయవంతం చేసి యాజమాన్యాన్ని చర్చలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఖాదర్, రీజియన్ సెక్రటరీలు వై.ఎన్.చంద్రశేఖర్, ఎన్.రాజశేఖర్, ఓబీసీ సెక్రటరీ ఎన్.జీ.రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మే 17న ఏసిఏ ఆధ్వర్యంలో బౌలర్ల ఎంపిక

### - ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి

అనంతపురం సిటీ, మే 7 ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బౌలర్ల ఎంపిక కార్యక్రమాన్ని ఈ నెల 17న నిర్వహించనున్నట్లు ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏసిఏ వినూత్నంగా రాష్ట్ర వ్యాప్తంగా బౌలర్ల హంట్‌ను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కేంద్రాలలో ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో మే 17న బౌలర్ల హంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. నూతన బౌలర్లను గుర్తించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏసిఏ నిర్వహిస్తోందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న క్రీడాకారులు సెలక్షన్స్‌కు హాజరు కావచ్చునని ఆయన సూచించారు. ఆన్‌లైన్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# గ్రామస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం

### - తహశీల్దారు శేషారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శేషారెడ్డి

శింగనమల, మే 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక నెల ఒక గ్రామం, నాలుగు సందర్శనలు కార్యక్రమం గురువారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భూ, రెవెన్యూ సదస్సులను గ్రామస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమని, నేటి నుంచి ప్రతి నెలా మొదటి గురువారం నుంచి మండల వ్యాప్తంగా రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామాలను రెవెన్యూ వివాద రహిత గ్రామాలుగా మార్చడం, భూ కచ్చితత్వం, పారదర్శకత్వం పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్, మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్‌కుమార్, తరిమెల పిహెచ్‌సి వైద్యాధికారి డా.శంకర్‌నాయక్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, అక్బర్, ఎంఈఓ నరసింహరాజు, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య,, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, పుచ్చకాలయ రాము, పెరవలి సురేష్, మాజీ సర్పంచు రాజు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లెదర్ ఫ్యాక్టరీని తనిఖీ చేసిన అధికారులు



లెదర్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

శింగనమల, మే 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి వద్ద ఉన్న లెదర్ ఫ్యాక్టరీని గురువారం విజయవాడ నుంచి వచ్చిన లీడ్‌క్యాప్, పొల్యూషన్, ఇండస్ట్రీయల్ అధికారులు తహశీల్దారు శేషారెడ్డి, విఆర్ఓ నాగేంద్ర, సర్వేయర్ రాజు తదితరులు తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు.

### అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా

అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో

అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫాక్స్‌కాన్ వారు మహిళల ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించబడుతోందని ఫౌండేషన్ సభ్యులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించడం ఈ జాబ్ మేళా ప్రధాన ఉద్దేశ్యం. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసెంబ్లీ ఆపరేటర్/క్వాలిటీ అసోసియేట్ కాగా దేవనహళ్లి కెఐఏబి బెంగళూరులో పని చేయాల్సి ఉంటుందన్నారు. రూ.15,795/ అటెండెన్స్ బోనస్ రూ.750/ఫిట్ అలవెన్స్ రూ.1,100/ నెలకు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బస్సు సౌకర్యం, 3 పూటల భోజన సదుపాయం, ఇపిఎఫ్, ఈఎస్ఐ సురక్షితమైన పని వాతావరణం కల్పించబడుతుందన్నారు. కమ్మభవన్‌లో ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కోరారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు క్యూఆర్ ద్వారా నమోదు చేసుకొని ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు 6364512292, 9247030111లో సంప్రదించాలని కోరారు.

# గ్రామ ప్రజలు తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలి

### డి ఎల్ డి ఓ యోగానంద రెడ్డి.



ఇంటింటి చెత్త సేకరణ పన్నులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, మే 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లిగ్రామపంచాయతీలోని ప్రజలు తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలని డి ఎల్ డి ఓ యోగానంద రెడ్డి తెలిపారు. గురువారం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను డి ఎల్ డి ఓ యోగానంద రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ తో కలిసి తనిఖీ చేశారు.అదే విధంగా గ్రామ ప్రజలు అందరు కూడా ఇంటి దగ్గరే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు వేరు చేసిన చెత్తను ప్రజలు ఇవ్వాలని కోరారు. అదే విదంగా ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పైన ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు స్వచ్ఛ రథం మీ ఊరికి వచ్చినప్పుడు మీ దగ్గర ఉన్న పొడి చెత్త ను స్వచ్ఛ రథం వారికీ ఇస్తే మీకు సరిపడే వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వారు చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని సందర్శించి క్లాప్ మిత్రాలకు వర్మీ తయారు చేయాలని తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత పత్తి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### - వ్యవసాయ శాఖ అధికారులు.



విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, మే 07 ప్రభాతవార్త

నిషేధిత పత్తి విత్తనాల విక్రయం చట్టారీత్యా నేరమని వాటిని అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. కలుపు మందులను తట్టుకునే పత్తి విత్తనాలకు రాష్ట్రంలో ఎటువంటి అనుమతి లేదని అలాంటి విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు గురువారం అనంతపురం పట్టణం లోని విత్తన దుకాణాలను గుంటూరు కమిషనరేట్ కార్యాలయం ఏ డి ఏ కళ్యాణ్ కుమార్ వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో నిల్వ ఉంచిన పత్తి విత్తనాల నమూనాలను సేకరించి వాటిలో కలుపు మందులు తట్టుకునే తట్టుకునే లక్షణాలు ఉన్నాయో లేదా అన్న ది టెస్టింగ్ ద్వారా పరీక్షించారు ఈ తనిఖీల్లో నిషేధిత విత్తనాలు ఎక్కడా లభించలేదని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు కొనుగోలు సమయములో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు గుర్తింపు పొందిన డిస్ట్రిబ్యూటర్ల వద్దనుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరడం జరిగింది . ఈ తనిఖీ కార్యక్రమంలో రూరల్ మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట కుమార్ టెక్నికల్ వ్యవసాయ అధికారి రాకేష్ నాయక్ పాల్గొన్నారు.

# భట్రాజుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్ మే 6 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా భట్రాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఇంటర్మీడియట్ మరియు పదవతరగతి పరీక్షలో 80 ఎనభై శాతం పైగా మార్కులు సాధించిన 31 మంది విద్యార్థిని /విద్యార్థులకు నగదు బహుమతితో పాటుగా మెమొంటో మరియు మెడల్స్ అందించుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పోటీ పరీక్షలో ఉత్తీర్ణులై, జూనియర్ సివిల్ జడ్జి ఉద్యోగం సాధించిన కుమారి అక్కిరాజు అఖిలకు, సబ్ అకౌంట్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చిన విష్ణువర్ధన్ రాజుకు, సబ్ రిజిస్టర్ ఉద్యోగం వచ్చిన కుమారి ఎస్ ఆర్. సుష్మిత చంద్రకి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక శారదానగర్ లోని భట్రాజు కళ్యాణమండపం నందు ఉమ్మడి అనంతపురం జిల్లా భట్రాజు సంక్షేమ సంఘం అధ్యక్షులు యల్లమరాజు బాలాజీ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి భట్టు మనోహర కుమార్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు కులశేఖర రాజు, శ్రీనివాసరాజు , మారుతీ ప్రసాద్ , గోవింద రాజ , కే.వి కుమార్ రాజు, సరోజమ్మ , భాస్కర రాజు, వీరాంజనేయులు , సుబ్బారాజు , నాగభూషణ్ రాజు, రంగరాజు , బాలరాజు , కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

### - నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పామిడి, మే 07 ప్రభాతవార్త



ఎద్దులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్

గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు ఏపిఎస్పి డీసీఎల్ అధికారులు చర్యలు చేపడు తున్నారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి, పాళ్యం విద్యుత్ సబ్‌స్టేషన్లలో పనులను చేపట్టడం జరుగుతుందని అందువల్ల శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఆయా సబ్‌స్టేషన్ల పరిదిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ మధు సూదర్ ఒక ప్రకటనలో కోరారు. పట్టణంతో పాటు గ్రామాలకు సైతం నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్న ఉద్దేశ్యంతో ఎద్దులపల్లి, పాళ్యం సబ్‌స్టేషన్లలో పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ ఎప్పుడుంటుదో.. ఎప్పుడు నిలిచిపోతుందో.. తెలియని పరిస్థితులతో గ్రామీణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపద్యంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించటంలో బాగంగా సబ్‌స్టేషన్లలో పనులను చేపడుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చమన్ కుటుంబం, పరిటాల కుటుంబం వేర్వేరు కాదు

## - కొత్తపల్లి చమన్ ఘాట్ వద్ద నివాళులర్పించిన సునీత, శ్రీరామ్, సిద్ధార్థ



చమన్‌ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు



**రామగిరి, మే 7 ప్రభాతవార్త**

చమన్ కుటుంబం, పరిటాల కుటుంబం వేర్వేరు కాదని.. మేము ఎప్పటికీ ఒక్కటేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని ఆప్త మిత్రుడు, మాజీ జడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ 8వ వర్ధంతి కార్యక్రమాన్ని రామగిరి మండలం ఆర్.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చమన్ సతీమణి రమీజా, కుమారుడు ఉమర్‌తో కలిసి చమన్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారీస్థాయిలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిటాల రవి, చమన్ అన్నదమ్ముల కంటే ఎక్కువగా ఉండేవారన్నారు. ఏకష్టంవచ్చినా, నష్టంవచ్చినా ఇద్దరూ కలిసే ఉండేవారన్నారు. పరిటాల రవీంద్రమరణం తర్వాత మేము పడిన బాధలు అన్నీ ఇన్నీ కావన్నారు. అప్పట్లో చమన్ అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఆకుటుంబం కూడా అలాగే ఇబ్బందులు పడిందన్నారు. చమన్ ఎక్కడ ఉన్నా మా కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకునేవారన్నారు. మారెండు కుటుంబాలు దాదాపు పదేళ్లపాటు పడినబాధలు చాలామందికి తెలియవన్నారు. నాతోపాటు రమీజా భర్తల్ని కోల్పోయి చాలా ఇబ్బందులు చూశామన్నారు. ప్రస్తుతం చమన్ కుమారుడు ఉమర్ ఎంతో కష్టపడి వైద్య విద్య పూర్తి చేయడంతో పాటు రాజకీయాల్లో కూడా చురుగ్గా ఉన్నారన్నారు. శ్రీరామ్, ఉమర్ ఇద్దరు భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాల్లో చూడాలన్నదే తమ ఆశ అని అన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం మే 7 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గోళ్లగోవిందప్ప ఆహ్వానంమేరకు వారిగృహమునందు సత్యనారాయణస్వామి పూజలోపాల్గొని స్వామివారికి పూజలునిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం నూతన వదువరులైన సతీష్ వెడ్స్ శ్వేత సాయిలను ఆశీర్వదించి కానుకలను అందచేశారు ఈకార్యక్రమంలో శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గ కన్వీనర్ పాలబండ్ల శ్రీ రాములు పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న సాయం ఎప్పటికీ మరువలేరు

## - 10మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే సునీత



సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దృశ్యం

**రామగిరి, మే 7 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సాయాన్ని కొన్ని కుటుంబాలు ఎప్పటికీ మరువలేవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి, కనగానపల్లి మండలానికి చెందిన పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో రామగిరి, కనగానపల్లి మండలాలకు చెందిన 10మంది లబ్ధిదారులకు రూ.4.87లక్షల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల ముఖ్య నాయకులు, లబ్ధిదారులతోకలిసి ముఖ్యమంత్రిచంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంసమయంలో మనకుఎవరైనా సాయం అందిస్తే.. దానిని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్నివేల కుటుంబాలకు ముఖ్యమంత్రి సాయం చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఇప్పటికే చాలా మందికి సాయం అందించామన్నారు. ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా గతం కంటే మెరుగ్గా అందుతున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా రవిచంద్ర



నియామక పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం మే 7 ప్రభాతవార్త**

రాయదుర్గం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది డి.రవిచంద్రను నియమిస్తునట్లు రాయదుర్గం మున్సిపల్ కమీషనర్ నియామక పత్రం ఇచ్చినట్లు న్యాయవాది తెలిపారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామక పత్రంను ఇవ్వడం జరిగిందని న్యాయవాది చెప్పారు. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కు నియమితమైన న్యాయవాది 2002 నుంచి లాయర్ గా రాయదుర్గం కోర్టులో విధులు నిర్వహిస్తున్నానని సివిల్, క్రిమినల్ కేసులలోను ప్రావీణ్యం పొంది ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కు ఉమ్మతి వారి నుండి నియమితులై 3 ఏళ్లు ఆయన చెప్పారు. రామ దుర్గం బార్ అసోషియోషన్ ప్రెసిడెంట్ గతంలో ఏకవంగ ఎంపికై విధులు సేవలందించడం జరిగిందని ఆయన వివరించారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించిన ఎమ్మెల్యే కాలవ, అందుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టంకశాల హనుమంతు, ఇతర తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్త లకు, కూటమి నాయకులకు, స్నేహితులకు, న్యాయవాద మిత్రులకు ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని





నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ,నూతన వధువరులకు జ్ఞాపికను అంజదేస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కరిగానిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సింగిల్ విండో అధ్యక్షులు చిత్రలింగప్ప ఆహ్వానం మేరకు వారి అన్న కుమారుడు రవివర్మ వెడ్స్ భారతిల వివాహ వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైవాహిక జీవితాన్ని సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేపాక్షి శిల్పకళా వైభవం అద్భుతం

## -ఆలయాన్ని సందర్శించిన కేంద్ర సంయుక్త కార్యదర్శి మీరా మొహంతి



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న మీరా మొహంతి



మీరా మొహంతిని సత్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మే 7 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని కేంద్ర భూసంస్కరణల శాఖ సంయుక్త కార్యదర్శి మీరా మొహంతి గురువారం సందర్శించారు. ఢిల్లీ నుంచి విచ్చేసిన ఆమెకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లోని చారిత్రక కట్టడాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడి శిల్పాలను చూసి అబ్బురపడ్డారు. విజయనగరకాలపు శిల్పకళావైభవానికి ప్రతీకగా అర్ధాంతరంగా నిలిచిన కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. ప్రసిద్ధ అంతరిక్ష స్తంభం విశిష్టతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ పాదం ప్రాశస్త్యం గురించి తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ గర్భాలయంలోని వీరభద్రస్వామిని, దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాశస్త్యాన్ని, అక్కడి శిల్పకళా విశిష్టతను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, డిటి కుమారస్వామిరెడ్డి, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హిందూ స్మశానవాటికలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన జె.సి



పనులను పరిశీలిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మే 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో వున్న కైలాస మోక్ష దామం (హిందూ స్మశానవాటిక)ను గురువారం మాజీ మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్మశానవాటికలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పెయింటింగ్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. త్వరలో కైలాస మోక్ష దామం యొక్క రూపు రేఖలు మారనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, తదితరులు వున్నారు.

# గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలి

## - పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

## - చెన్నేకొత్తపల్లి మండలంలో పార్టీ నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

**చెన్నేకొత్తపల్లి, మే 07 ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని, మనం గడచిన 22నెలల కాలంలో ప్రజలకు ఏం చేస్తున్నామో చెప్పడంతో పాటు.. ఇంకా గ్రామాల్లోని ప్రజలకు చేయాల్సిన కార్యక్రమాలను గుర్తించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం చెన్నేకొత్తపల్లి మండలం లోని వెంకటంపల్లి, పులేటిపల్లి గ్రామాల నాయకులు కార్యకర్తలతో ఆమె రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ రెండు గ్రామాలతో పాటు మండలంలో సమస్యల గురించి చర్చించారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే సునీతకు వివరించారు. గ్రామాల్లో మనం ఇప్పటి వరకు ఎన్ని పనులు చేశాం.. ఎంత మందికి సంక్షేమ పథకాలు అందించామన్నది ప్రతి కార్యకర్తకు తెలియాలన్నారు. దీనిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. గత ఐదేళ్లలో చేయలేని పనులను ఈ 22నెలల కాలంలోనే చేశామన్నారు. గతం కంటే ఎక్కువగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసినట్టు చెప్పారు. ఇవన్నీ ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అలాగే ఇంకా గ్రామాల్లో మనం ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నది గుర్తించాలన్నారు. ప్రజలు ఇబ్బంది పడే వాటి గురించి దృష్టి సారించాలన్నారు. మరోవైపు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పని చేయాలన్నారు. చిన్న చిన్న విబేధాలు ఉంటే పక్కన పెట్టి.. అంతా కలిసి కట్టుగా ముందుకెళ్లాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా.. తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు, ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మా రథోత్సవం



బ్రహ్మోరథోత్సవ దృశ్యం

**రాయదుర్గం మే 7 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీప్రసన్న వెంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం అంగ రంగ వైభవంగాజరిగింది ఈసందర్భంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు మధ్య శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు బలిహరణం నిర్వహించారు అనంతరం తొమ్మిది గంటలకు మడుగు తీరని పుష్పాలంకరణతో సిద్ధం చేశారు ఈ సందర్భంగా పురోహితులు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం భావించారు అనంతరం శ్రీ లక్ష్మీసమేత వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చి పేరు పైన కొలువు తీర్చారు అక్కడి నుంచి వినాయక సర్కిల్ వరకు లాగారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ వైపు కాలువ శ్రీనివాసులు జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు తెలుగుదేశం నాయకులు పాల్గొని తేరును లాగారు.

# నిశ్చితార్థ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు



నిశ్చితార్థ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు

**అనంతపురం సిటీ, మే 7 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి కుమారుని నిశ్చితార్థవేడుకలకు మాజీఎమ్మెల్యేలు హాజరై కాబోయేనూతన వధువరులను ఆశీర్వదించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి కుమారుడు నిశ్చితార్థ వేడుకలు వధువు నివాసంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశే ్వశ్వర్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిలతోపాటు ఇతర నేతలు కలిసి వెళ్లి కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# కడప హజ్ భవన్ ను నిర్వీర్యం చేసేందుకు సీఎం నారా చంద్రబాబు కుట్ర

## వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ విమర్శ



వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

**అనంతపురం సిటీ మే 7.ప్రభాత వార్త**

కడప హజ్ భవన్ ను నిర్వీర్యం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుట్ర పన్నుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ విమర్శించారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హజ్ భవన్ ను అభివృద్ధి పరుస్తామని ప్రతి జిల్లా కేంద్రంలో హజ్ భవన్ లను నిర్మిస్తామని మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. హజ్ భవన్ లను నిర్వీర్యం చేసేందుకు నైపుణ్య శిక్షణ పేరుతో వాటిని పూర్తిగా రూపుమాపేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఇప్పుడు వాటిని నిరుపయోగంగా ఉన్నాయని నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ల సమావేశంలో చెప్పడం అత్యంత దౌర్భాగ్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో హజ్ యాత్రికుల కోసం ప్రత్యేకమైన కేంద్రం లేకపోవడంతో హైదరాబాద్ బెంగుళూరు కేంద్రాల నుంచి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలపై చిన్న చూపు చూస్తున్నారని ఇప్పటికైనా వారి ఆలోచన తీరు మానాలని ఆయన సూచించారు.

# శ్రీరామ్ కలెక్టర్ వినతి పత్రంపై స్పందించిన అధికార యంత్రాంగం

## అమృత్ 2.0ద్వారా పట్టణ త్రాగునీటి ఎద్దడి తీర్చడానికి 31.73 కోట్లు మంజూరు

## ఎర్రగుంట వాటర్ పంప్ హౌస్ ని పరిశీలించిన పరిటాల శ్రీరామ్



ఎర్రగుంట వాటర్ పంప్ హౌస్ ని పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, మే 6, ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడిపై సత్యసాయిజిల్లా కలెక్టర్‌కి ఇచ్చినవినతి పత్రంపై అధికారులు స్పందించారు. గత రెండునెలలుగా ధర్మవరం పట్టణంలో కొన్ని ప్రాంతాలలో దాదాపు 10 నుంచి 15 రోజులు వరకు త్రాగునీరు రాకపోవడంతో ప్రజా దర్బార్ లో ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన శ్రీరామ్ తక్షణమే సత్యసాయి జిల్లా కలెక్టర్‌ని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అమృత్2.వీ పథకం ద్వారా ధర్మవరం పట్టణ నీటి ఎద్దడి నివారణకు 31.73 కోట్లతో మోటర్లు, పైపులైన్లు,మరియు ధర్మవరం పట్టణంలో మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. వాటిపై ఈరోజు జిల్లా పబ్లిక్ హెల్త్ అధికారి , టెండర్లు దక్కించుకున్న జెఎస్డబ్ల్యు మేనేజర్ తదితరులు పార్నపల్లి పంప్‌హౌస్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి ప్రస్తుతం 25 లీలిదీ నీటి సరఫరా జరుగుతోందని, ఆదనపు నిధులు వినియోగం ద్వారా పట్టణానికి 35 MLD నీటిసామర్థ్యం పెరగడం జరుగుతుందని వీటి పనులు ఒక నెలలో ప్రారంభమవుతాయని సంబంధిత గుత్తేదారులు తెలియజేశారు. అదేవిధంగా ఈరోజు పరిటాల శ్రీరామ్ త్రాగునీటి ఎద్దడి పై తనే స్వయంగా పరిశీలించడానికి, ఎర్రగుంట సర్కిల్ లో గల పంప్ హౌస్ ను పరిశీలించారు. సంబంధిత మున్సిపల్ డి.ఈతో నీటి సమస్య అడిగి తెలుసుకున్నారు. పూర్వపు మోటర్లు పూర్తిస్థాయిలో మోరాయిస్తున్నాయని కొన్ని కాలిపోయాయని 30 లక్షల రూపాయలతో కొత్తగా 6 మోటర్లకు టెండర్లు పిలిచామని 10 నుండి 15 రోజుల్లో పూర్తిస్థాయిలో ధర్మవరంపట్టణంలో నీటిసమస్య రాకుండా చొరవ తీసుకుంటామని శ్రీరామ్ కు తెలియజేశారు అనంతరం అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామ్‌కమిషనర్, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. పట్టణంలో కొన్నిచోట్ల త్రాగునీటిసమస్య, డ్రైన్స్ సమస్య చెత్తసేకరణ జరగడంలేదని, అధికారులు వీటిపై నిర్లక్ష్యం వహించవద్దని తక్షణమే అధికారులంతా కలిసి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్, సంబంధిత అధికారులను శ్రీరామ్ కోరారు. అదేవిధంగా జోన్3లో గల ప్రియాంకనగర్, ఎల్పి కేపురం, ఎంజి కాలనీ, వైయస్సార్ కాలనీ ఇందిరమ్మ కాలనీ కేతిరెడ్డి కాలనీ లి1,లి2, లి3,లి4 ఏరియాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే పై కాలనీలో నీటి సమస్య రాకుండా ఏడు రోజుల్లో త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని అధికారులను శ్రీరామ్ కోరారు. అదేవిధంగా జోన్లవారీగా ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అధికారులతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులను కూడా వాట్సాప్ గ్రూప్‌లోచేర్చి త్రాగునీటిసమస్యపై ఎప్పటికప్పుడు స్పందించే విధంగా చొరవ తీసుకోవాలని కమిషనర్ ను శ్రీరామ్ కోరారు. హిందూ స్మశాన వాటికపై కూడా శ్రీరామ్ కమిషనర్‌తోచర్చించారు. హిందూ స్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటుపై వెంటనే చొరవ తీసుకోవాలని కమిషనర్‌ను శ్రీరామ్ కోరారు. స్పందించిన కమిషనర్‌పై సమస్యలన్నింటిని లిఖితపూర్వకంగా రాసుకొని ఏడు రోజుల్లో పరిష్కరిస్తామని శ్రీరామ్‌కు తెలియజేశారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

**పుట్టపర్తి(కలెక్టరేట్), మే 07, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో మన్యవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం అల్లూరి చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ సక్సేన, జిల్లా పర్యాటక, డిఆర్‌డిఎ పిడి నరసయ్య , ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్ రెడ్డి కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.